# కందుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు





**- ఇప్పటికే 20 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం**
**- సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణకు కృతజ్ఞతలు**
**- అభివృద్ధిలో రాజీలేదన్న ఎమ్మెల్యే ఇంటూరి**
**- 28.5 లక్షలతో నిర్మించిన జజ రోడ్డు, డ్రైనేజీ ప్రారంభం**

**కందుకూరు : ప్రజలకి చేరువ**

మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎక్కడా రాజీపడకుండా కోట్ల రూపాయలతో పనులు చేస్తున్నట్లు కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని దివి శివలింగప్రసాద్ ఇంటి వద్ద నుంచి తాళ్లూరి రమణయ్య ఇంటి వరకు 28.5 లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు, సిసి డ్రైన్ ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వార్డు అధ్యక్షుడు కొచ్చర్ల తనూజ్ ఆధ్వర్యంలో స్థానికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదన్నారు. ఎక్కడ చూసినా గుంతల రోడ్లు కనిపించాయని చెప్పారు. గత ఎన్నికల ప్రచార సమయంలో కూడా స్థానికులు ఈ రోడ్డు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కందుకూరు పర్యటనకు వచ్చినప్పుడు, మున్సిపాలిటీ గురించి ఆయనకు వివరించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన సీఎం, 50 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. అందులో భాగంగా ఇప్పటికే 20 కోట్ల నిధులు మున్సిపాలిటీకి విడుదల కాగా, వాటితో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. గత ఎన్నికల్లో కందుకూరు మున్సిపాలిటీ ప్రజలు తనకు అత్యధిక మెజారిటీ ఇచ్చిన విషయాన్ని తాను ఎప్పటికీ మరిచిపోనని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కందుకూరు అభివృద్ధికి గురించి అడిగినప్పుడల్లా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో నిధులు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారం మరువలేనిదని చెబుతూ వారిద్దరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇద్దరి సహకారంతో మునిసిపాలిటీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, రాబోయే రోజుల్లో కందుకూరును నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ కే.అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, పార్టీ సీనియర్ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, వార్డు అధ్యక్షుడు కొచ్చర్ల తనూజ్, స్థానిక నేతలు బెల్లం వెంకటేశ్వర్లు, వడ్డేళ్ల వెంకట్రావు, కొడాలి శ్రీధర్, చుండూరి మాల్యాద్రి, నల్లూరి సింగయ్య, దివి శ్రీను, రావి జాలయ్య, రాయి రాము, అత్తోట మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్




**- పరీక్షా కేంద్రాల పరిశీలన.. డ్రోన్ సర్వైలెన్స్ వినియోగం**

**కనిగిరి : ప్రజలకి చేరువ**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా డీఎస్పీ శ్రీ సాయి ఈశ్వర్ యశ్వంత్ పలు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా సమీక్షించారు. ?కేంద్రాల్లోని భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాలు మరియు నిర్వహణ తీరును పరిశీలించిన డీఎస్పీ , తనిఖీల్లో వెల్లడైన కొన్ని చిన్నపాటి లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యాధునిక నిఘా నీడలో ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న సీసీటీవీ కెమెరాల నిఘాతో పాటు, ఈసారి అదనంగా డ్రోన్ సర్వైలెన్స్‌ను కూడా వినియోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనివల్ల పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రతి కదలికను నిశితంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందని వివరించారు. ?విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారు ఒత్తిడి లేని వాతావరణంలో పరీక్షలు రాసేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అందరూ సమన్వయంతో పరీక్షలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సులభ సంపాదన కోసం వాహన చోరీలు:





**- ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన బేస్తవారిపేట పోలీసులు**

**బేస్తవారిపేట : ప్రజలకి చేరువ**

ఎటువంటి శ్రమ లేకుండా సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో వాహన చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్జిల్లా దొంగలను బేస్తవారిపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కాపురం డిఎస్పీ నాగరాజు నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ?పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడ జిల్లాకు చెందిన గంగాధర్ రావు, కడప జిల్లాకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తులు జంటగా ఏర్పడి గత కొంతకాలంగా మార్కాపురం డివిజన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరు ప్రధానంగా పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. కొన్ని నెలల క్రితం గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక టాటా ఇంట్రా ఆటోను, అలాగే బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాక్టర్‌ను అపహరించినట్లు నిందితులు అంగీకరించారు. వీటితో పాటు వివిధ ప్రాంతాల్లో మరో నాలుగు ద్విచక్ర వాహనాలను కూడా వీరు దొంగిలించారు. ?బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసిన బేస్తవారిపేట పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల కదలికలపై నిఘా ఉంచారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 14 లక్షల రూపాయల విలువైన ఆటో, ట్రాక్టర్ మరియు నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ నాగరాజు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నామని, ప్రజలు తమ వాహనాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా డిఎస్పీ అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన. మాజీ ఎమ్మెల్యే కదిరి




**సి ఎస్ పురం, ప్రజలకు చేరువ**

వెలిగండ్ల మండలానికి చెందిన గుంటక రఘురామిరెడ్డి గారి కుమార్తె డాక్టర్ లిఖితారెడ్డి, డాక్టర్ వంశీకృష్ణా రెడ్డి ల వివాహ వేడుక ఆదివారం హైదరాబాద్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి గారు, రెడ్డి కార్పోరేషన్ మాజీ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, జడ్పిటీసి సభ్యులు గుంటక తిరుపతి రెడ్డి, ముక్కు బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులతో కదిరి బాలకృష్ణ ఆత్మీయ కలయిక

**సి ఎస్ పురం, ప్రజలకు చేరువ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాసులురెడ్డిని కదిరి బాబురావు విద్యాసంస్థల కోశాధికారి కదిరి బాలకృష్ణ ఆదివారం హైదరాబాద్ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మంత్రులతో బాలకృష్ణ పలు విషయాలపై అభిప్రాయాలు అదేవిధంగా క్లాస్మేట్స్ గా ఉన్న పాత స్నేహితులైనందున ఆత్మీయంగా పరస్పరం అభినందనలు తెలియజేసుకుంటూ స్మృతులను పంచుకున్నారు.

# కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి లక్ష రూపాయల భారీ విరాళం



**కనిగిరి : ప్రజలకి చేరువ**

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో సాగుతున్న అభివృద్ధి పనులకు కనిగిరి మండలం రాగిమనిపల్లి గ్రామం నుండి అనూహ్య స్పందన లభించింది. గ్రామానికి చెందిన ప్రముఖ దాత ఎనిమిరెడ్డి బాలకోటయ్య ఆసుపత్రి అభివృద్ధి నిమిత్తం తన వంతు సహకారంగా ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ మొత్తానికి సంబంధించిన నగదును కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ని స్వయంగా కలిసి అందజేశారు.

**దాతృత్వాన్ని అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి......**

విరాళం అందజేసిన ఎనిమిరెడ్డి బాలకోటయ్య సేవా గుణాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. నియోజకవర్గంలోని పేద వర్గాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే తమ ధ్యేయమని, ఇందుకు దాతల సహకారం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. బాలకోటయ్య అందించిన ఈ నిధులను ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. సమాజం పట్ల బాధ్యతతో స్పందించిన బాలకోటయ్యని ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

**సేవా పథంలో రాగిమనిపల్లి గ్రామస్తుల ఆదర్శం...**

?ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో సామాన్య ప్రజలు సైతం భాగస్వాములు కావడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. రాగిమనిపల్లి గ్రామస్తులు చూపిన ఈ చొరవ ఇతర గ్రామాల వారికి మరియు దాతలకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సహాయ సహకారాల వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతమై, సామాన్యులకు భరోసా లభిస్తుందని పలువురు ప్రశంసించారు.

# నిశితార్థ మహోత్సవం లో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల

**గిద్దలూరు : ప్రజలకు చేరువ**



ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహించిన. జాస్తి విష్ణు ఽ దామచర్ల హారిక ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారు హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వధూవరుల కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మాట్లాడి, వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. యువజంట భవిష్యత్తులో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు




**సి ఎస్ పురం, ప్రజలకు చేరువ**
జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరొందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారికి ఆదివారం ప్రీతికరమైన రోజు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నారాయణస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవదర్శనం పొందారు. అభిషేక సమయంలో దేవస్థానం పరిసరాలు మంత్రోచ్చారణలతో మార్మోగాయి. పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలతో అర్చకులు స్వామివారికి సంప్రదాయ ప్రకారం అభిషేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరించారు అనంతరం గోపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గోశాల వద్ద గోవును పవిత్రంగా అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేయగా భక్తులు శాంతి, సమృద్ధి కోసం ప్రార్ధనలు చేశారు. తదుపరి దేవస్థానం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో దాసరి నారాయణస్వామి, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాలమర్రు గ్రామంలో బాలల పార్లమెంట్ ప్రమాణ స్వీకారం

**క్రోసూరు ఫిబ్రవరి 22 ప్రజలకి చేరువ**
మండలంలోని బాలమర్రు గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ బాలల పార్లమెంట్ సభ్యులకి ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో బాధ్యత గా ఉంటూ సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు అదేవిధంగా చిన్న వయసు నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుండే పెద్దలపట్ల గౌరవం మర్యాద అనే విషయాలు పార్లమెంట్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుందన్నారు పిల్లలు భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా రాణిచాలంటే ఇప్పటినుంచే వారికి హక్కులు బాధ్యతలు గురించి తెలియజేయాలన్నారు. గ్రామాల్లో పిల్లలకి పార్లమెంటు ఏర్పాటు చేసి వారికి విద్య మీద బాలల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ వారి భావాలను వ్యక్తపరిచే విధంగా పిల్లల్ని సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న రాణి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



అన్నారు ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్న ఆరోగ్య కేంద్రం కొచ్చి వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ,సమస్త సిబ్బంది బత్తుల బాబు ,బ్యూ లా, పిల్లల తల్లిదండ్రులు అనిత, లింగయ్య ,మరియు చంద్రలేఖ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలమర్రు గ్రామంలో బాలల పార్లమెంట్ ప్రమాణ స్వీకారం





క్రోసూరు మండలం బాలమర్రు గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ బాలల పార్లమెంట్ సభ్యులకి ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో బాధ్యత గా ఉంటూ సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు అదేవిధంగా చిన్న వయసు నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుండే పెద్దలపట్ల గౌరవం మర్యాద అనే విషయాలు పార్లమెంట్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుందన్నారు పిల్లలు భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా రాణిచాలంటే ఇప్పటినుంచే వారికి హక్కులు బాధ్యతలు గురించి తెలియజేయాలన్నారు. గ్రామాల్లో పిల్లలకి పార్లమెంటు ఏర్పాటు చేసి వారికి విద్య మీద బాలల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ వారి భావాలను వ్యక్తపరిచే విధంగా పిల్లల్ని సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న రాణి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్న ఆరోగ్య కేంద్రం కొచ్చి వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ,సమస్త సిబ్బంది బత్తుల బాబు ,బ్యూ లా, పిల్లల తల్లిదండ్రులు అనిత, లింగయ్య ,మరియు చంద్రలేఖ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో విషాదం ఆటో ప్రమాదంలో మహిళ మృతి

**గురజాల ఫిబ్రవరి 22 ప్రజలకి చేరువ**
పల్నాడు జిల్లా లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గురజాల టౌన్ నుండి కూలీ పనుల నిమిత్తం వెళ్తున్న ఆటో ప్రమాదం సంభవించింది. గురజాల ఊరు చివరలో ధనలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ వద్ద ఉన్న స్పీడ్ బేకర్ సమీపంలో ప్రయాణిస్తున్న ఆటోకు అమర్చిన డోర్ అకస్మాత్తుగా ఊడిపోవడంతో, ఆటోలో కూర్చున్న ఇద్దరు మహిళలు రోడ్డుపై పడిపోయారు. ఈ ఘటనలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరొక మహిళ తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడిన మహిళను వెంటనే గురజాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. కూలీ పనులకు బయలుదేరిన మహిళలపై ఇలా ప్రమాదం సంభవించడం హృదయ విదారకమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# శ్రీ సీతారామా చంద్ర స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




**పెదకూరపాడు: ఫిబ్రవరి 22 ప్రజలకి చేరువ**
మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు స్వగ్రామం తుళ్ళూరు మండలం పెదపరిమి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవం ద్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంత కుమారి కుటుంబ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సిద్ధమైన శ్రీ వివేకానంద విద్యానికేతన్




**ప్రజలకి చేరువ**
ఇంటర్ పరీక్షలు నిర్వహించేందుకు శ్రీ వివేకానంద విద్యానికేతన్ అన్ని ఏర్పాట్లు చేశామని ఎ. సి.ఎస్. శిరీష తెలిపారు. సోమవారం ఫస్ట్ ఇయర్ పరీక్షకు 543 మంది విద్యార్థులు హాజరు కానున్నారని వారన్నారు. మంగళవారం సెకండ్ ఇయర్ 453 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని సి.ఎస్. రమేష్ బాబు వెల్లడించారు. పరీక్ష తరగతి గదులను సిఎస్ రమేష్ బాబు డి.వో . వీరయ్య పరిశీలించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని ఒక ప్రకటనలో తెలిపారు. మారిన సంస్కరణలపై ఇన్విజిలేటర్ లకు తగు సూచనలను అందించారు.

# నియోజకవర్గ నూతన కార్యాలయ భవన నిర్మాణ శంకుస్థాపన



**ప్రజలకి చేరువ**
పార్లమెంట్, నియోజకవర్గ నూతన కార్యాలయ భవన నిర్మాణ శంకుస్థాపన, బాపట్ల పార్లమెంట్ నూతన కమిటీ ప్రామాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ఎమ్మెల్సీ,3వ జోన్ ఇన్ ఛార్జ్ వేపాటి చిరంజీవిరావు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్.విజయ్ కుమార్ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేశారు.

# నీటి కోసం కష్టాలు పడుతున్న గ్రామస్తులు

**రాచర్ల :ప్రజలకు చేరువ**
రాచర్ల మండలం ఆకవీడు గ్రామంలో గత పది రోజులుగా పంచాయతీ బోరు మరమ్మతులకు గురై ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. సమస్యపై సర్పంచ్, సెక్రటరీలకు విన్నవించినా ఫలితం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పసుపోషక రైతులు గ్రామస్తులు మైళ్ల దూరం ప్రయాణం తాగునీటి కోసం అయినా స్పందించని అధికారులు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీటి సమస్యలను తీర్చి ప్రజలకు నీటిని అందించాలని కోరుకుంటున్న గ్రామస్తులు. నిరుపయోగంగా ఉన్న బోరుబావుల వల్ల ముఖ్యంగా చిన్నారుల భద్రతపై ఆందోళన నెలకొంది.

